

పీహెచ్‌సీల్లో మెరుగైన వైద్యం

ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. - 8లో



సాంకేతిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి - 8లో

సాంకేతిక విజ్ఞానాన్ని యువత అందిపుచ్చుకోవాలని సెంచూరియన్ వర్సిటీ వీసీ రాజు పిలుపునిచ్చారు.



జాతీయ బాక్సింగ్ పోటీలకు జిల్లా క్రీడాకారులు - 8లో

జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు జిల్లాకు చెందిన పలువురు క్రీడాకారులు ఎంపికయ్యారు.

న్యూస్‌రీల్

జగనన్నకు చెబుదాం రద్దు

పార్వతీపురం: క్రిస్మస్ సెలవు కారణంగా కలెక్టర్ కార్యాలయ సమావేశమందిరంలో సోమవారం నిర్వహించాల్సిన జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్టు జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని అర్జీదారులు గమనించాలని కోరారు.

జెడ్పీలో సెమీ క్రిస్మస్ వేడుకలు



సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జెడ్పీ సీఈఓ రాజ్‌కుమార్

విజయనగరం రూరల్: జెడ్పీ కార్యాలయంలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జెడ్పీ సీఈఓ కె.రాజ్‌కుమార్ ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకలకు జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఉమ్మడి విజయనగరం జిల్లా ప్రజలందరికీ జెడ్పీ చైర్మన్ మేరీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జెడ్పీ చైర్మన్‌కు జెడ్పీ సీఈఓ రాజ్‌కుమార్ క్రిస్మస్ బహుమతులు అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో దత్తిరాజేరు జెడ్పీటీసీ సభ్యురాలు రౌతు రాజేశ్వరి, డీఎల్‌డీఓ నిర్మలా దేవి, జెడ్పీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

డీఐజీ వార్షిక తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న విశాఖరేంజ్ డీఐజీ హరికృష్ణ

రాజాం సిటీ: రాజాం రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని విశాఖరేంజ్ డీఐజీ ఎస్.హరికృష్ణ శనివారం సందర్శించారు. క్రైమ్ రికార్డులు పరిశీలించారు. దర్యాప్తులో ఉన్న కేసుల వివరాలు రూరల్ సీఐ ఎస్.శ్రీనివాసరావును అడిగితెలుసుకున్నారు. అనంతరం కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అస్మాపర్వీన్, చీపురుపల్లి డీఎస్పీ ఎ.ఎస్.చక్రవర్తి, టౌన్ సీఐ కె.రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

అ'పూర్వ'కలయిక



ప్రిన్సిపాల్ ఎస్.ఎస్.శాస్త్రికి జ్ఞాపికను అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

విజయనగరం రూరల్: వారంతా రెండు దశాబ్దాల కిందట కోరుకొండ సైనిక్ స్కూల్‌లో కలిసి చదువుకున్నారు. పాఠశాల వార్షికోత్సవాల్లో భాగంగా శనివారం సమ్మేళనమయ్యారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకుంటూ, ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. పాఠశాలలో కలియతిరుగుతూ రోజంతా ఉత్సాహంగా గడిపారు. వారే.. 1998–2005 బ్యాచ్‌కు చెందిన సైనిక్‌స్కూల్ విద్యార్థులు. సుమారు 60 మంది విద్యార్థులు పదకొండేళ్ల చిరుప్రాయంలో కోరుకొండ సైనిక పాఠశాలలో చేరి వేర్వేరు సెక్షన్‌లు, వసతి గృహాల్లో స్నేహితులుగా ఉండి, ఒకే తరగతి గదిలో విద్యనభ్యసించారు. పాఠశాల విద్య అనంతరం ఉన్నత చదువులు చదువుకుని దేశ రక్షణ రంగం, వైద్య రంగం, ఇంజినీరింగ్, వ్యాపారాల్లో స్థిరపడ్డారు. అందరూ ఒకచోటకు చేరి స్కూల్ గొప్పతనాన్ని చాటారు. కుటుంబ సమేతంగా వచ్చి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. పూర్వవిద్యార్థులందరినీ పాఠశాల ప్రిన్సిపాల్, గ్రూప్ కెప్టెన్ ఎస్.ఎస్.శాస్త్రి అభినందించారు. ఆటోమేటిక్ చపాతీ తయారీ యంత్రాన్ని ప్రిన్సిపాల్ చేతుల పాఠశాలకు పూర్వవిద్యార్థులు అందించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం, వింగ్ కమాండర్ ఎస్.కేశవన్, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

విజ్ఞానం పంచిన వైజ్ఞానిక ప్రదర్శన

- సృజనకు పదునుపెట్టిన విద్యార్థులు
- ఉత్సాహంగా సాగిన జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన పోటీలు
- 45 పాఠశాలల నుంచి 80 ప్రాజెక్టులు, 185 మంది విద్యార్థులు
- ప్రాజెక్టులను పరిశీలించిన జేసీ, విద్యాశాఖ అధికారులు



వైజ్ఞానిక ప్రాజెక్టు వివరాలను విద్యార్థిని అడిగి తెలుసుకుంటున్న జేసీ గోవిందరావు, డీఈఓ ప్రేమ్‌కుమార్

పార్వతీపురంటౌన్: విద్యార్థులు సృజనకు పదును పెట్టారు. వినూత్న ఆలోచనలను ప్రాజెక్టుల రూపంలో ప్రదర్శించి అబ్బురపరిచారు. జిల్లా అధికారుల ప్రశంసలు అందుకున్నారు. పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలోని డీవీఎం స్కూల్‌లో శనివారం నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన విజ్ఞానం పంచింది. జిల్లా వ్యాప్తంగా 45 పాఠశాలల నుంచి 185 మంది విద్యార్థులు పాల్గొని 80 ప్రాజెక్టులను ప్రదర్శించారు. అటల్ టింకరింగ్ ప్రయోగ శాలల నుంచి 40 ప్రాజెక్టులను ఏర్పాటు చేశారు. జేసీ రోణంకి గోవిందరావు వైజ్ఞానిక ప్రాజెక్టులను తిలకించి విద్యార్థులను అభినందించారు. పాఠశాలలో పాఠాలు బోధించడంతో పాటు విద్యార్థుల్లో ఇమిడి ఉన్న శాస్త్రీయత, సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇటువంటి వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాయన్నారు. విద్యార్థి దశ నుంచే సృజనకు పదునుపెడుతూ సామాజిక అంశాలనే పరిశోధనలకు ఎంచుకొని కొత్త ఆలోచనలతో నమూనాలను రూపొందించి ప్రతిభ చూపాలని సూచించారు.

జిల్లా స్థాయి విజేతలు రాష్ట్రస్థాయికి...

జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ ఇప్పటికే పాఠశాల, మండల స్థాయిలో వైజ్ఞానిక ప్రదర్శన పోటీలు నిర్వహించామన్నారు. మండల స్థాయిలో ఎంపికైన వారంతా జిల్లాస్థాయిలో పాల్గొన్నారని తెలిపారు. జిల్లా స్థాయిలో ఎంపికైన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారన్నారు. విద్యా వైజ్ఞానిక పోటీలకు న్యాయనిర్ణేతలుగా ఆర్.తేజేశ్వరరావు, ఎస్.ఉమామహేశ్వరరావు, జి.తులసి వ్యవహరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గౌరీశ్వరి, పాలకొండ ఉప విద్యాశాఖ అధికారి డి.గోపాలకృష్ణ, మండల విద్యాశాఖ అధికారులు వై.విమలకుమారి, కె.ప్రసాదరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.గోవింద, జిల్లా సైన్స్ అధికారి జి.లక్ష్మణరావు, జిల్లా కో ఆర్డినేటర్ పి.రామకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి విజేతలు వీరే...

గ్రూపు కేటగిరీలో

స్థానం	ప్రాజెక్టు	గెలుపొందిన వారు
మొదటి	ఆర్గానిక్ కంపోస్టు ఉపయోగాలు	పి. పల్లవి, వై.జశ్వంత్ (జెడ్పీహెచ్‌ఎస్ మరిపివలస)
రెండవ	ఆటోమెటిక్ ఫైర్ సేఫ్టీ డివైజ్	బి. జయరాజు, వై.సాయిజగదీష్ (జెడ్పీహెచ్‌ఎస్, నర్సిపురం)
మూడవ	పేదవాడి కలల గృహాలు	సాయి మనోహర్, చరణ్ సాయి (జెడ్పీహెచ్‌ఎస్ కత్తుల కవిటి)

వ్యక్తిగత విభాగంలో..

స్థానం	ప్రాజెక్టు	గెలుపొందిన వారు
మొదటి	రసాయనిక వ్యర్థాలను నిర్మూలించే యంత్రం	ఆర్.సాత్విక్ నాయక్ (ఏకలవ్య మోడల్ స్కూల్, కురుపాం)
రెండవ	సులభంగా మెట్లు ఎక్కే యంత్రం	కె.చరణ్‌తేజ (జెడ్పీ హెచ్‌ఎస్ ఎం.సింగిపురం)
మూడవ	గేర్‌బాక్సు పనిచేసే యంత్రం	కె.లక్ష్మీప్రసాద్ (ఏపీపీడబ్ల్యూఆర్‌ఎస్ బాయ్స్, కొమరాడ)

టీచర్ల విభాగంలో

స్థానం	ప్రాజెక్టు	గెలుపొందిన వారు
మొదటి	నూతన రెజీన్	పి.వెంకటేశ్వరరావు(జెడ్పీహెచ్‌ఎస్,నీలానగరం)
రెండవ	నూతన వ్యవసాయ యంత్రం	ఎన్. పోలినాయుడు (జెడ్పీహెచ్‌ఎస్, నర్సిపురం)
మూడవ	సహజ సిద్ధమైన ఎరువులు	వి.జానకి (ఎంపీపీఎస్,పి.కోనవలస)

అటల్ టింకరింగ్ విభాగంలో

స్థానం	ప్రాజెక్టు	గెలుపొందిన వారు
మొదటి	అడ్డులు తొలగించే రోబో	బి. పావని (ఏపీఎంఎస్ స్కూల్, సాలూరు)
రెండవ	అగ్రికల్చర్ డ్రోన్	ఎం.విజయకుమార్(జీటీడబ్ల్యూఏహెచ్, గుమ్మలక్ష్మీపురం)
మూడవ	ఆల్కహాల్ డిటెక్టర్ ఇండికేటర్	ఎం.హేమశ్రీ (జీటీడబ్ల్యూఏహెచ్, భద్రగిరి)

● ప్రకృతితో సాగుదాం..



రసాయనిక ఎరువుల వినియోగంతో భూమి నిస్సారమవుతుంది. పంటలు విషతుల్యమవుతున్నాయి. అనేక వ్యాధులకు ఆ ఆహారమే కారణం. ప్రకృతి వ్యవసాయ విధానంలో ఆరోగ్యకర పంటలు పండించవచ్చు. వాతావరణంలోని కాలుష్యం తగ్గుతుంది. ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి ప్రకృతి వ్యవసాయమే సరైన మార్గమని వివరించేలా గైడ్ టీచర్ రాజారావు ఆధ్వర్యంలో మరిపివలస ఉన్నత పాఠశాల విద్యార్థులు పి. పల్లవి, వై.జశ్వంత్ రూపొందించిన ప్రాజెక్టు గ్రూపు విభాగంలో జిల్లాస్థాయిలో మొదటి స్థానంలో నిలిచింది.

● రసాయనక వ్యర్థాలను నిర్మూలిద్దాం



మనం వాడి విసిరేసిన ప్లాస్టిక్ వ్యర్థాలు పొలాలకు చేరుతున్నాయి. భూమి కలుషితమవుతుంది. పంటల సాగుకు అవరోధంగా మారుతోంది. కొన్నిరకాల రసాయనిక వ్యర్థాలతో ఆహారం విషతుల్యమవుతోంది. వీటిని అధిగమించి ఆరోగ్యకర పంటలు సాగుచేసే విధానాన్ని తెలియజేసేలా కురుపాం మండలం ఏకలవ్య మోడల్ స్కూల్ విద్యార్థి ఆర్.సాత్విక్‌నాయక్ రూపొందించిన ప్రాజెక్టు వ్యక్తిగత విభాగంలో జిల్లా స్థాయిలో మొదటిస్థానంలో నిలిచింది.

● గట్టి పదార్థానికి దక్కిన స్థానం



ఉపాధ్యాయ కేటగిరీలో జెడ్పీహెచ్‌ఎస్ నీలానగరం భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు పి.వెంకటేశ్వరరావు రూపొందించిన రెజీన్ పదార్థం తయారీ ప్రాజెక్టు రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపికైంది. ఈ పదార్థం తేలికైనది, దృఢమైనది. ఆరోగ్య, విమానయాన రంగాల్లో ఇది ఎంతో ఉపయోగకరమైనదని ఉపాధ్యాయుడు తెలిపారు.

● అబ్బురపరిచే రోబో..



ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానంలో వచ్చే అవాంతరాలను అధిగమించేలా సాలూరులోని ఏపీఎంఎస్ స్కూల్ విద్యార్థిని బి.పావని రూపొందించిన రోబో న్యాయనిర్ణేతలను ఆకర్షించింది. భవన నిర్మాణ రంగం, సాంకేతిక రంగంలో రోబో సేవలను ఉపయోగించుకోవచ్చు.

భక్తపల్లి



హన్‌మత్ వాహనంపై వేంకటేశ్వరుని తిరువీధి

- తోటపల్లి వేంకటేశ్వర స్వామి దర్శనానికి పోటెత్తిన భక్తులు
- ఉత్తరద్వార ముఖంగా దర్శనమిచ్చిన స్వామివారు



భక్తులను అలరించిన కోలాట ప్రదర్శన

గరుగుబిల్లి: ముక్కోటి ఏకాదశి పర్వదినాన తోటపల్లిలోని శ్రీవేంకటేశ్వరస్వామి వారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. స్వామివారికి ఉదయం సుప్రభాతసేవ, నిత్యారాధన, విశేషహోమాలు, పాశుర విన్నపం, మంగళాశాసనం తదితర పూజా కార్యక్రమాలను అర్చకులు వి.వి.అప్పలాచార్యులు జరిపారు. అనంతరం హనుమత్ వాహనంపై స్వామివారి ఉత్సవమూర్తులను వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి శ్రీకోదండ రామాలయం వరకు మేళతాళాలు, మంగళ వాయిద్యాలతో తిరువీధి మహోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం కోదండరామస్వామి ఆలయంలో ఉత్తరద్వారంగుండా భక్తులకు స్వామివారి దర్శనభాగ్యం కల్పించారు. ముక్కోటిదేవతలు సైతం వైకుంఠ ఏకాదశి నాడు ఉత్తర ద్వారం గుండా స్వామివారిని దర్శించారన్నారు. భూలోకంలో కూడా ఉత్తరద్వార దర్శనం వల్ల భక్తులకు సుఖసంతోషాలు కలుగుతాయని ఇతిహాసాలు చెబుతున్నాయన్నారు. దర్శనానికి వచ్చే భక్తులకు అన్నసంతర్పణ చేశారు. స్వామివారిని పార్వతీపురం అడిషనల్ జిల్లా జడ్జి ఎస్.ధామోదరరావు, పార్వతీపురం అడిషినల్ ఎస్పీ ఓ.దిలీప్ కిరణ్‌తో పాటు పలువురు దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ చైర్మన్ మ్రాపు సత్యనారాయణ, సిబ్బంది ఏర్పాట్లు చేశారు. అన్నదానానికి పార్వతీపురానికి చెందిన ద్వారపురెడ్డి శ్రీనివాసరావు దంపతులు నిధులు సమకూర్చారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన కోలాటప్రదర్శన భక్తులను అలరించింది.

ప్రతి గిరిజన గ్రామానికి రోడ్డు

- దండుసూర గూడ నుంచి పీటీమండ రోడ్డుకు రూ.5కోట్లు మంజూరు
- భూమిపూజ చేసి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి



కురుపాం మండలం దండుసూర గూడ నుంచి పీటీ మండ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి

కురుపాం: ప్రతి గిరిజన గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించడమే జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి అన్నారు. కురుపాం మండలంలోని ఊసకొండ పంచాయతీ దండుసూరగూడ నుంచి పీటీమండ గ్రామానికి రూ.5కోట్ల ఎడ్యుకేషన్ ఇన్‌ఫ్రాస్టక్చర్ నిధులతో 5.72 కిలో మీటర్ల బీటీ రోడ్డు నిర్మాణానికి ఆమె శనివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాలుగున్నరేళ్లలో గిరిజన గూడలకు ప్రగతి 'బాటలు' వేస్తున్నామన్నారు. గిరిజనాభివృద్ధికి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మొదటి ప్రాధాన్యమిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఐటీడీఏ ఇంజినీరింగ్ విభాగం ఈఈ జె.శాంతేశ్వరరావు, డీఈ సింహాచలం, ఏఈ చైతన్యతో పాటు కురుపాం జెడ్పీటీసీ గొర్లి సుజాత, ఎంపీపీ పద్మావతి, వైస్ ఎంపీపీ బిడ్డిక అన్నాజీరావు, రంగారావు, ఎంపీటీసీ సభ్యురాలు విద్యారాణి, మండల కన్వీనర్ గౌరీశంకరరావు, స్టేట్‌ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇందిరాకుమారి, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి వెంకటరావు, వాణిజ్య విభాగం అధ్యక్షుడు అంధవరపు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

రామగిరి చుట్టూ భక్త సిరి

- రామతీర్థంలోని బోడికొండ చుట్టూ భక్తుల ప్రదక్షిణ
- ఉత్తర ద్వారం నుంచి దర్శనమిచ్చిన సీతారామస్వామి
- అంగరంగ వైభవంగా మెట్లోత్సవం
- భక్తిశ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి పూజలు



బోడికొండ చుటూ ఉత్సవ విగ్రహాలతో ప్రదక్షిణ చేస్తున్న భక్తులు

నెల్లిమర్ల రూరల్: ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థంలో శనివారం నిర్వహించిన గిరి ప్రదక్షిణకు భక్తులు పోటెత్తారు. రామనామాన్ని స్మరిస్తూ బోడికొండ(నీలాచలం) చుట్టూ 12 కిలోమీటర్ల మేర ప్రదక్షిణలు చేశారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం వరకు సాగిన ఈ పుణ్యక్రతువులో విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలకు చెందిన భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. అర్చకులు ముందుగా సీతారామస్వామివారికి ఆరాధన, తిరుప్పావై సేవాకాలం, మంగళాశాసనం, తీర్థగోష్ఠి కార్యక్రమాలను నిర్వహించి వేకువజామున 5 గంటల నుంచి ఉత్తర ద్వార దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం సీతారామస్వామి వారి ఉత్సవవిగ్రహాలను మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకువెళ్లి తిరువీధి ఉత్సవాన్ని జరిపించారు.

వైభంగా కోదండరాముని మెట్లోత్సవం

బోడికొండపై కొలువుదీరిన శ్రీ కోదండ రామస్వామివారి మెట్లోత్సవం సాంస్కృతిక ప్రదర్శనల నడుమ కనులపండువగా సాగింది. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు కోదండ రామాలయానికి చేరుకునే మెట్లను శుభ్రంచేసి పసుపు, కుంకుమలతో బొట్లు పెట్టి అలంకరించారు. సాధుపరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి, అర్చక స్వాములు ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం గోపూజ చేపట్టి గిరి ప్రదక్షిణలను ప్రారంభించారు. గిరి ప్రదక్షిణలో సుమారు 10వేల మంది భక్తులు పాల్గొన్నట్టు అంచనా. అందరికీ దేవస్థానం అధికారులు అన్నప్రసాద వితరణ చేశారు. ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఆర్టీసీ రీజనల్ చైర్‌పర్సన్ గదల బంగారమ్మ తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు. ఎస్ఐ నారాయణరావు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు విధులు నిర్వహించారు.



శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

పార్వతీపురం మన్యం జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 8977519109 కు ఫిర్యాదు చేయండి..

ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష.. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
పాలకొండ	రూ. 580/-
కురుపాం	రూ. 775/-
పార్వతీపురం	రూ. 880/-
సాలూరు	రూ. 780/-

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన PIL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500

వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

24-12-2023

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

క్లుప్తంగా

ముగిసిన అటల్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

డెంకాడ: చింతలవలస ఎంవీజీఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఆరు రోజులుగా నిర్వహిస్తున్న అటల్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం శనివారంతో ముగిసింది. స్థిరమైన పదార్థాలు, నిర్మాణ పద్ధతులు, ప్రస్తుత పద్ధతులు, భవిష్యత్ మార్పులపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్అండ్‌టీకి చెందిన దాసం కిశోర్‌కుమార్ హాజరై, వివిధ అంశాలను వివరించారు. కార్యక్రమంలో కో–ఆర్డినేటర్ పి.మార్కొండేయరాజు, కన్వీనర్ సాగి మురళీసాగర్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం


మృతుడు ఇంతియాజ్(ఫైల్)

డెంకాడ: మండలంలోని మోదవలస వద్ద విజయనగరం–విశాఖపట్నం జాతీయ రహదారిలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహ్మద్ ఇంతియాజ్(27) అనే యువకుడు దుర్మరణం చెందాడు. ఎస్‌ఐ ఎస్.మహేష్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. విశాఖపట్నం నుంచి విజయనగరం వైపు వస్తున్న లారీ, అదే దారిలో మోటార్ సైకిల్‌తో వస్తున్న ఇంతియాజ్‌ను ఢీకొంది. దీంతో కిందపడిన ఇంతియాజ్ తలకు తీవ్రగాయం కాగా, అక్కడికక్కడే మృతి చెందాడు. ఈయన వెనక కూర్చొని ఉన్న మరో వ్యక్తికి గాయాలయ్యాయి. అప్రమత్తమైన స్థానికులు వైద్యసేవల నిమిత్తం క్షతగాత్రుడిని దగ్గరలోని ఆస్పత్రికి తరలించారు. అదే ఆస్పత్రికి మృతదేహం కూడా తరలించారు. మృతుడిది విశాఖపట్నం జిల్లాలోని గోపాలపట్నంగా తెలుస్తోంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాక్టర్ బోల్తా: మహిళ మృతి

చీపురుపల్లి రూరల్(గరివిడి): గరివిడి మండలంలోని వెదుళ్లవలస గ్రామంలో ట్రాక్టర్ బోల్తాపడిన దుర్ఘటనలో కోరాడ అప్పలనరసమ్మ(57) అనే మహిళ శనివారం మృతి చెందింది. ఇదే ఘటనలో పాండ్రంకి విజయ, బార్నాల సూర్యకళ అనే మరో ఇద్దరు మహిళలకు గాయాలయ్యాయి. గ్రామంలో వరినూర్పు పనులు ముగించుకుని, ట్రాక్టరులో ఇంటికి వెళ్తుండగా, ప్రమాదం జరిగినట్లు సమాచారం. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ఎల్.దామోదరరావు తెలిపారు.

ఊపిరాడక కౌలురైతు..


భామిని: భర్త మృతదేహంపై పడి రోదిస్తున్న భార్య గౌరమ్మ

భామిని: ఊపిరాడక కౌలురైతు పోతల రాములు(65) మృతి చెందాడు. ఈ విషాద ఘటన మండలంలోని లాహోరజోల గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. భార్య గౌరమ్మతో కలిసి గ్రామ శివారులోని వరిపొలంలోని గడ్డి కుప్పలకు నిప్పు పెట్టాడు. ఒక్కసారిగా ఎగసిపడిన మంటలు, వ్యాపించిన పొగకు అతడికి ఊపిరి ఆడలేదు. దీంతో ఉన్నచోటనే కుప్పకూలిపోయి విలవిలలాడుతూ ప్రాణాలు విడిచాడు. కళ్లెదుటే భర్త చనిపోవడాన్ని భార్య తట్టుకోలేకపోయింది. మృతదేహంపై పడి బోరున విలపించింది. మృతుడికి ఓ కొడుకు, కూతురు ఉన్నారు.

వ్యక్తికి గాయాలు

రాజాం సిటీ: స్థానిక శ్రీకాకుళం రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో కాళ్ల ప్రదీప్ అనే వ్యక్తికి గాయాలయ్యాయి. ఈ ఘటనపై శనివారం కేసు నమోదు చేశామని ఎస్‌ఐ వి.బి.రామకృష్ణారావు తెలిపారు. తాలాడ గ్రామానికి చెందిన ప్రదీప్, తన చిన్నాన్న రాజేష్‌తో కలిసి శుక్రవారం సాయంత్రం ద్విచక్ర వాహనంతో రాజాం వైపు వస్తున్నారు. వారికి ఎదురుగా వచ్చిన జేసీబీ ఢీకొనడంతో ప్రదీప్ గాయాలపాలయ్యాడు. స్థానికుల సహాయంతో స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ ఆస్పత్రికి క్షతగాత్రుడిని తరలించి, చికిత్సనందించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.

వృద్ధుడి అదృశ్యంపై కేసు నమోదు

భోగాపురం: మండలంలోని కొల్లిపేట గ్రామానికి చెందిన పెంటమాని పెంటయ్య అనే వృద్ధుడు కనిపించకపోవడంపై శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ కృష్ణమూర్తి తెలిపారు. ఇంట్లో ఎవరికి చెప్పకుండా ఈ నెల 19వ తేదీన ఇంటి నుంచి బయటకు వెళ్లిన అతడు ఇంతవరకు ఇంటికి రాకపోవడంతో అతని భార్య అంకమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామన్నారు.

చికెన్

బ్రాయిలర్

లైవ్	డ్రెస్‌డ్	స్కిన్‌లెస్
₹110	₹190	₹200

పీహెచ్‌సీల్లో మెరుగైన వైద్యం

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో(పీహెచ్‌సీ) మెరుగుపడ్డ సేవలు
- అందుబాటులో 63 రకాల పరీక్షలు
- నాలుగున్నరేళ్లలో 77.29 లక్షల మందికి వైద్యం
- మరో 24.46 లక్షల మందికి రక్తపరీక్షలు
- జిల్లా వ్యాప్తంగా 48 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు


రాకోడు పీహెచ్‌సీలో గర్భిణికి ఐరన్ సుక్రోజ్ ఇంజెక్షన్ ఎక్కిస్తున్న దృశ్యం


రాకోడు పీహెచ్‌సీలో రక్తపరీక్ష చేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్

విజయనగరం ఫోర్ట్: ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వైద్యరంగానికి పెద్దపీట వేస్తున్నారు. నాడు–నేడు పథకం కింద ఇప్పటికే ఆస్పత్రులను అభివృద్ధి చేయగా, ఆ తర్వాత పీహెచ్‌సీల దగ్గర నుంచి ఏరియా ఆస్పత్రుల వరకు అన్నింట్లో వైద్యసిబ్బంది కొరత లేకుండా జాగ్రత్త వహించి, సకాలంలో జనానికి వైద్యసేవలు అందేలా చేసింది. దీంతో పాటు గ్రామాల్లోనే వెల్‌నెస్ సెంటర్ల ఏర్పాటు, ఫ్యామిలీ డాక్టర్ విధానం, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజారోగ్యానికి ప్రాధాన్యమిస్తూ రావడం జరుగుతోంది. వైఎస్సార్‌సీపీ అధికారం చేపట్టిన తర్వాత గ్రామీణులకు ఆరోగ్య భరోసానిచ్చే పీహెచ్‌సీ(ప్రాథమిక ఆరోగ్య కేంద్రం)ల్లో సమూలమైన మార్పులు వచ్చాయి. గతంలో టీడీపీ హయాంలో పీహెచ్‌సీల్లో పరిస్థితులు చాలా అధ్వానంగా ఉండేవి. వైద్యులు, సిబ్బంది, మందుల కొరత విపరీతంగా ఉండేవి. ఇప్పుడు అవేవీ లేకుండా రోగులకు అవసరమైన సేవలన్నీ సకాలంలో లభిస్తున్నాయి. దీంతో జగనన్న పాలనపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రతి పీహెచ్‌సీలో ఇద్దరు వైద్యులు..

2019కు ముందు టీడీపీ హయాంలో ఒక పీహెచ్‌సీకి ఒక్క వైద్యుడు మాత్రమే ఉండేవారు. ఆ వైద్యుడు ఏదైనా పని నిమిత్తం సెలవు పెడితే చాలు ఆస్పత్రిని ఆశ్రయించే వారికి సేవలు కరువయ్యేవి. అటువంటి దుస్థితి ఉండకూడదన్న సదుద్దేశ్యంతో ఇప్పటి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రతి పీహెచ్‌సీలో ఇద్దరు వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టింది. ఒక వైద్యుడు సెలవులో ఉంటే మరో వైద్యుడు కచ్చితంగా పీహెచ్‌సీలో అందుబాటులో ఉంటున్నారు. దీంతో ప్రజలకు అవసరమైన వైద్య సేవలు నిత్యం అందుతున్నాయి. ఇదిలా ఉండగా, గతంలో పీహెచ్‌సీలో ఒక స్టాఫ్‌నర్సు ఉంటే ఇప్పుడు ఏకంగా ముగ్గురు స్టాఫ్‌నర్సులు అందుబాటులో ఉంటున్నారు. వీరితో పాటు ఎంఎన్‌వో, ఎఫ్‌ఎన్‌వోను కూడా నియమించారు. ఇదివరకు రెండు, మూడు పీహెచ్‌సీలకు ఒకేఒక ల్యాబ్ టెక్నీషియన్ ఉంటే, ప్రస్తుతం ప్రతి పీహెచ్‌సీకి ఓ ల్యాబ్ టెక్నీషియన్ ఉన్నారు. గతంలో 10, 14 రకాల వైద్య పరీక్షలు మాత్రమే చేశారు. ప్రస్తుతం 63 రకాల వైద్య పరీక్షలు చేస్తున్నారు. అప్పట్లో 5, 10 పీహెచ్‌సీల్లో మాత్రమే 24 గంటల సేవలుండేవి. ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా ఉన్న 48 పీహెచ్‌సీల్లోనూ 24 గంటల సేవలు అందుబాటులో ఉన్నాయి. గతంలో కొన్ని పీహెచ్‌సీల్లో మాత్రమే ప్రసవాలు చేసేవారు, ఇప్పుడు అన్ని పీహెచ్‌సీల్లోనూ ప్రసవాలు చేస్తున్నారు. ప్రసవానికి అవసరమైన గదులను ప్రతి పీహెచ్‌సీలో ఆధునీకరించారు.

జిల్లాలోని 48 పీహెచ్‌సీల్లో..

2019 నుంచి ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 48 పీహెచ్‌సీల్లో 77.29 లక్షల మందికి వైద్యసేవలు అందించారు. అలాగే 24.62 లక్షల మందికి వైద్యపరీక్షలు చేశారు.

2019 నుంచి 2023 నవంబరు నెలాఖరు నాటికి అందించిన వైద్యసేవలు, వైద్యపరీక్షల వివరాలిలా ఉన్నాయి..

సంవత్సరం	వైద్యసేవలు	వైద్యపరీక్షలు
2019-20	18,30,368	5,89,860
2020-21	14,04,382	2,76,384
2021-22	19,06,334	4,94,148
2022-23	15,91,841	5,74,532
2023-24	9,96,686	5,27,219

రాత్రి వేళల్లోనూ సేవలు..



ప్రభుత్వం చేపట్టిన నాడు–నేడు పథకం పనుల ద్వారా ఆస్పత్రుల రూపురేఖలు మారాయి. పీహెచ్‌సీలతో పాటు ప్రధాన ఆస్పత్రుల్లోనూ రోగులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, వైద్యసేవలు, వైద్యపరీక్షలు, అందుబాటులో ఉన్నాయి. రాత్రి వేళల్లోనూ ఇప్పుడు పీహెచ్‌సీల్లో సేవలందిస్తున్నాం.

– డాక్టర్ ఎస్.భాస్కరరావు, డీఎంహెచ్‌వో.

బాగా చూస్తున్నారు..



నాకు సుగర్ వ్యాధి ఉంది. ఎప్పటికప్పుడు టెస్ట్ చేసుకోవడానికి వెళ్తున్నాను. పీహెచ్‌సీలో ఇప్పుడు చాలా బాగా చూస్తున్నారు. డాక్టర్ పరీక్ష చేయించుకోమని చెప్పగానే ల్యాబ్‌కు వెళ్తే అక్కడి ల్యాబ్ టెక్నీషియన్ నాకు షుగర్ పరీక్ష చేసి, రిపోర్టు కూడా త్వరగానే ఇచ్చేశారు.

– చెల్లూరు కృష్ణమ్మ, పినవేమలి గ్రామం, విజయనగరం మండలం.

ఘనంగా జాతీయ రైతు దినోత్సవం


శ్రీశర్వణన్‌ను సత్కరిస్తున్న కళాశాల డైరెక్టర్ శశిభూషణరావు

విజయనగరం టౌన్: దేశానికి రైతే వెన్నెముక అని, అటువంటి రైతును గౌరవించుకోవడం బాధ్యతగా భావించాలని కోయంబత్తూరుకి చెందిన శ్రీశర్వణన్ అన్నారు. జాతీయ రైతు దినోత్సవం పురస్కరించుకుని, స్థానిక గాజులరేగ పరిధిలోని సీతం ఇంజినీరింగ్ కళాశాలలో కల్టివేటింగ్ ది ఫ్యూచర్ ఇన్నోవేషన్ అండ్ సస్టైనబులిటీ ఇన్ అగ్రికల్చర్ అనే అంశంపై శనివారం సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఆహార భద్రతకు రైతులు చేస్తున్న అమూల్యమైన సహకారాన్ని గుర్తిస్తూ ఏటా జాతీయ రైతు దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. సీతం డైరెక్టర్ మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ ఆహార భద్రతకు భరోసా కల్పించడంలో రైతులది కీలక పాత్రని, వారి జీవనోపాధిని మెరుగుపర్చేందుకు సమగ్ర సహాయక వ్యవస్థల ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సాంకేతికతను ఉపయోగించుకోవడం, వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహించడం, వ్యవసాయాభివృద్ధికి సమగ్ర విధానాన్ని పెంపొందించడంపై విలువైన అంశాలను వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రామ్మూర్తి, సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ జి.రవికిశోర్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ బాక్సింగ్ పోటీలకు జిల్లా క్రీడాకారులు


ఎంపికైన జేఎన్‌టీయూ జీవీ జట్టుతో సిబ్బంది


జాతీయ బాక్సింగ్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు


తెర్లాం: సాఫ్ట్‌బాల్ పోటీలకు జోధ్‌పూర్ పయనమైన క్రీడాకారులు

విజయనగరం: జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు జిల్లాకు చెందిన పలువురు క్రీడాకారులు ఎంపికయ్యారు. ఇటీవల జిల్లా వేదికగా నిర్వహించిన స్కూల్ గేమ్స్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నలుగురు రాష్ట్ర జట్టుకు ఎంపికైనట్లు బాక్సింగ్ కోచ్ బి.ఈశ్వరరావు శనివారం తెలిపారు. ఎంపికైన వారిలో అండర్–14 విభాగానికి పి.దుర్గాప్రసాద్, డి.దేవస్వరూప్ ఉండగా, అండర్–19 విభాగానికి సంబంధించి, జి.వసంత్ ఉన్నారు. వీరంతా మహారాష్ట్రలో జరిగే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

సౌత్‌జోన్ పోటీలకు జేఎన్‌టీయూ జీవీ జట్టు..

విజయనగరం: సౌత్‌జోన్ ఇంటర్ వర్సిటీ ఖోఖో పోటీలకు జేఎన్‌టీయూ జీవీ జట్టు సిద్ధమైంది. జిల్లా కేంద్రంలోని జేఎన్‌టీయూ జీవీ మైదానంలో నిర్వహించిన ఎంపిక పోటీల్లో వివిధ ఇంజినీరింగ్ కళాశాలలకు చెందిన క్రీడాకారులు పాల్గొనగా, వీరిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 12 మంది సౌత్‌జోన్ ఇంటర్ వర్సిటీ పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన వారిలో జేఎన్‌టీయూ జీవీకి చెందిన టి.విజయ్‌కుమార్, ఎం.తేజతో పాటు విజ్ఞాన్ కళాశాలకు చెందిన బి.హరిప్రసాద్, కె.జగదీష్, రఘు కాలేజీకి చెందిన పి.హర్షవర్ధన్, ఎల్.మనీష్, ఎంవీజీఆర్ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన జి.హేమంత్‌కుమార్, జి.సాగర్‌కుమార్, సత్య కళాశాలకు చెందిన జె.సాయిరామ్, జీఎంఆర్ కళాశాలకు చెందిన ఎ.మణికంఠ, ఎం.ఈశ్వర్‌తేజ, ఎన్ఎస్ఆర్ కళాశాలకు చెందిన కె.సాగర్ ఉన్నారు. వీరంతా ఈ నెల 26వ తేదీ నుంచి 30వ తేదీ వరకు కేరళలోని కాలికట్ యూనివర్సిటీలో జరిగే సౌత్‌జోన్ ఇంటర్ వర్సిటీ పురుషుల ఖోఖో పోటీల్లో పాల్గొంటారు. ఎంపికైన క్రీడాకారులను జేఎన్‌టీయూ జీవీ వీసీ కె.వెంకటసుబ్బయ్య, రిజిస్ట్రార్ జి.జయసుమ, ప్రిన్సిపాల్ కె.శ్రీకుమార్, స్పోర్ట్స్ కో–ఆర్డినేటర్ డాక్టర్ పాపారావు, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ కె.నాగరాజు, తదితరులు అభినందించారు.

జోధ్‌పూర్‌కు క్రీడాకారుల పయనం..

తెర్లాం: జాతీయ స్థాయి సీనియర్ సాఫ్ట్‌బాల్ ఫెడరేషన్ కప్ పోటీలకు జిల్లా క్రీడాకారులు శనివారం పయనమయ్యారు. మహారాష్ట్రలోని జోధ్‌పూర్‌లో ఈ నెల 25 నుంచి 28వ తేదీ వరకు జరిగే పోటీల్లో వీరంతా పాల్గొననున్నారు. నవంబర్‌లో కర్నూలులో జరిగిన రాష్ట్ర స్థాయి సీనియర్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో జిల్లా పురుషుల జట్టు తృతీయ స్థానం, మహిళల జట్టు ప్రథమ స్థానం సాధించగా, ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆరుగురు క్రీడాకారులు జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. వీరిలో పురుషుల జట్టులో గొండేల అనీల్‌కుమార్, ఒ.మహేష్ ఉండగా, మహిళల జట్టులో బి.సాయితులసి, బి.సుప్రియ, టి.ప్రశాంతి, పి.మౌనిక ఉన్నారు. జాతీయ పోటీల్లో కూడా విశేష ప్రతిభ కనబరిచి, రాష్ట్రానికి, జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, పీడీలు, పీఈటీలు ఆకాంక్షించారు.

తొలి ప్రయత్నంలోనే ఎస్‌ఐ కొలువు


ఎస్‌ఐగా ఎంపికైన జగదీష్‌ను అభినందిస్తున్న అడిషనల్ ఎస్పీ దిలీప్‌కిరణ్

పార్వతీపురం: తొలి ప్రయత్నంలోనే ఎస్‌ఐ(సబ్ఇన్‌స్పెక్టర్) కొలువు సాధించారు గరుగుబిల్లి మండలం, పెద్దూరుకు చెందిన గుంట్రెడ్డి జగదీష్. ఎలాగైనా ఎస్‌ఐ ఉద్యోగం సాధించాలన్న పట్టుదలతో 2019లో సీఐఎస్‌ఎఫ్ కానిస్టేబుల్ ఉద్యోగానికి రాజీనామా చేశారు. ఆ తర్వాత రైల్వే ఉద్యోగం సాధించి, చేసినా తృప్తి చెందలేదు. ఎస్‌ఐ జాబ్ కోసం రాత్రింబవళ్లు శ్రమించి, జోన్–2 ఎస్‌ఐ పరీక్ష ఫలితాల్లో 250 మార్కులతో 20వ ర్యాంక్ సాధించి, ఎస్‌ఐగా ఎంపికయ్యారు. తల్లిదండ్రులు రామినాయుడు, పార్వతిలు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. శనివారం జగదీష్‌ను గ్రామస్తులతో పాటు పార్వతీపురం మన్యం జిల్లా అడిషనల్ ఎస్పీ దిలీప్‌కిరణ్ అభినందించారు.

27న స్వయం ఉపాధి శిక్షణకు ఇంటర్వ్యూలు

రాజాం సిటీ: స్థానిక జీఎంఆర్ నైరెడ్‌లో ఈ నెల 27వ తేదీన ఉచిత స్వయం ఉపాధి శిక్షణకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నామని డైరెక్టర్ కె.శశిధర్ శనివారం తెలిపారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, పార్వతీపురం మన్యం జిల్లాలకు చెందిన 19 నుంచి 40 ఏళ్ల మధ్య వయసున్న నిరుద్యోగ స్త్రీ, పురుషులు అర్హులని, పురుషులకు రిఫ్రిజిరేషన్ ఎయిర్ కండిషనింగ్(75 రోజులు), కంప్యూటర్ డీటీపీ(45 రోజులు)లలో శిక్షణ ఉంటుందన్నారు. స్త్రీలకు లేడీస్ టైలరింగ్‌లో 30 రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నామన్నారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే వారు పదోతరగతి మార్క్ షీట్, రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు తీసుకునిరావాలన్నారు. జనవరి 2వ తేదీ నుంచి శిక్షణ ప్రారంభమవుతుందని, శిక్షణా కాలంలో ఉచితంగా భోజనం, వసతి ఉంటుందన్నారు. వివరాలకు ఫోన్ నంబర్లు 9014716255, 9491741129, 9866913371, 9989953145 ను సంప్రదించాలని కోరారు.

విద్యార్థుల్లో సృజనాత్మక శక్తికి వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం



మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

- జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విజయనగరం పూల్‌బాగ్: విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మక శక్తిని వెలికితీసేందుకు విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం చేస్తాయని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. నగరంలోని సెయింట్ ఆన్స్ బాలికల ఉన్నత పాఠశాలలో దక్షిణ భారత స్థాయి విద్య, వైజ్ఞానిక ప్రదర్శన–2023–2024 శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్పీ చైర్మన్‌తో పాటు మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, జిల్లా విద్యా శాఖాధికారి బి.లింగేశ్వరరెడ్డి హాజరై, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో గొప్ప ప్రాజెక్టులు రూపొందించి, ప్రదర్శించారని తెలిపారు. విద్యాభివృద్ధికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యమిస్తున్నారని ప్రశంసించారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దారన్నారు. మరో అడుగు ముందుకు వేసి, ఎనిమిదో తరగతి విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌లను అందజేసి, వారి బంగారు భవితకు బాటలు వేశారన్నారు. రాష్ట్రాన్ని విద్యాంధ్రప్రదేశ్ చేయాలనే లక్ష్యంతో సీఎం జగనన్న కృషి చేస్తున్నారన్నారు. ఈ ప్రదర్శనలో మొత్తం 237 ప్రాజెక్టులకుగాను విద్యార్థులు వ్యక్తిగత, గ్రూపు, టీచర్ విభాగాల్లో పాల్గొన్నారు. విద్యార్థుల వ్యక్తిగత ప్రాజెక్టులు 121, గ్రూపు ప్రాజెక్టులు 101, టీచర్ విభాగంలో 16 ప్రాజెక్టులను ప్రదర్శించారు. వ్యక్తిగత విభాగం నుంచి జెడ్పీహెచ్ఎస్,పెరుమాళి విద్యార్థి ఆర్.సిద్ధు (స్మార్ట్‌హౌస్) ప్రథమస్థానం సాధించారు. జెడ్పీహెచ్ఎస్, దోలపేట విద్యార్థిని ఐ.హాసిని(స్మార్ట్‌ట్రాలీ)ద్వితీయస్థానం, నెల్లిమర్ల ఎంజేపీ జూనియర్ కళాశాల విద్యార్థిని పి.జ్యోత్స్న(ఉమెన్ సేఫ్టీ) తృతీయ స్థానం సాధించారు. అలాగే గ్రూపు కేటగిరీ నుంచి భోగాపురం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు బి.వెంకటేష్, ఎం.చరకుమార్(యాక్సిడెంట్ ప్రివెన్షన్ ఎట్ కర్వ్‌డ్ రోడ్స్) ప్రథమ స్థానం సాధించారు. గుజ్జంగివలస జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు బి.రాకేష్, సీహెచ్ లక్ష్మీనారాయణ(సోలార్ సైకిల్) ద్వితీయస్థానం, పెదవేమలి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు జి.ప్రవీణ్, జి.నగేష్(ట్రిగనోమెట్రిక్‌రేషియో, అప్లికేషన్స్) తృతీయ బహుమతి సాధించారు. టీచర్స్ కేటగిరీకి సంబంధించి, కంచరాం జెడ్పీ ఉన్నత పాఠశాల, పి.వేణుగోపాల్(మల్టిపుల్ పారలల్ రేస్) ప్రథమ స్థానం, కొట్యాడ జెడ్పీ ఉన్నత పాఠశాల ఎ.నరేష్(లోకాస్ట్ టీఎల్ఎమ్) ద్వితీయస్థానం, మరుపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల, బి.సూర్యప్రకాశ్(రిమోవల్ ఆఫ్ ఫ్లోరిన్) తృతీయస్థానం సాధించారు. కార్యక్రమంలో కెల్ల పీఏసీఎస్ అధ్యక్షుడు కె.వి. సూర్యనారాయణరాజు, డిప్యూటీ డీఈవోలు కె.వాసుదేవరావు, బ్రహ్మాజీరావు, డీసీఈబీ సెక్రటరీ సన్యాసిరాజు తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

- సెంచూరియన్ వర్సిటీ స్నాతకోత్సవంలో వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఎన్.రాజు


మాట్లాడుతున్న సెంచూరియన్ వర్సిటీ వీసీ రాజు


వర్సిటీ సిబ్బందితో డిగ్రీలు పొందిన విద్యార్థులు

నెల్లిమర్ల రూరల్: సాంకేతిక విజ్ఞానాన్ని యువత అందిపుచ్చుకోవాలని సెంచూరియన్ వర్సిటీ వీసీ ప్రొఫెసర్ జి.ఎస్.ఎన్.రాజు అన్నారు. మండలంలోని టెక్కలి సెంచూరియన్ వర్సిటీలో మూడో స్నాతకోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు డిగ్రీలు(పట్టాలు) అందుకోవడంతోనే సరిపెట్టుకోకుండా బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని సూచించారు. జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని, వర్సిటీలో వివిధ కోర్సులు రూపొందించామని, పరిశోధన కేంద్రాలు ఏర్పాటు చేసి, ఆవిష్కరణల దిశగా పయనించడానికి అవసరమైన వాతావరణాన్ని కల్పించామన్నారు. యువత సవాళ్లను ఎదుర్కొనేలా వారిని తీర్చిదిద్దుతున్నామన్నారు. ఇదే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లార్సెన్ అండ్ టోబ్రో ఇన్ఫో చీఫ్ పనీష్‌రావు మాట్లాడుతూ తనకు గౌరవ డాక్టరేట్ అందించడం చాలా ఆనందంగా ఉందని, వర్సిటీ అన్నిరంగాల్లోనూ ముందంజలో ఉందన్నారు. వర్సిటీ ఉపాధ్యక్షుడు డి.ఎన్.రావు మాట్లాడుతూ 2017 నుంచి ఏపీ క్యాంపస్‌లో కోర్సులు నిర్వహిస్తున్నామని, విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించేలా కృషి చేస్తున్నామన్నారు. అనంతరం 140 మంది విద్యార్థులకు డిగ్రీలు, 12 మందికి బంగారు పతకాలను అందించారు. కార్యక్రమంలో వర్సిటీ వీసీ పీకే మహంతి, అధ్యక్షుడు ముక్తికాంత్ మిశ్రా, రిజిస్ట్రార్ పల్లవి, ఒడిశా క్యాంపస్ వీసీ సుప్రియా పట్నాయక్, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

ADMISSIONS
- M.Com, M.A English, Spot / M.Q Admissions Last Date: 29/12/2023. Ladies no Tution Fee, Gents 5,000/- PLNM Degree College, Opp: ANU, Gnt. 9177408565 [G-781740]

EDUCATION
- డైరెక్ట్ 10th, One Sitting Inter, B.A, Degree, PG, BBA, BCA, MBA, MCA, Diploma, B.Tech, M.Tech, D.Pharma, B.Pharma, B.SC (Arg), B.SC (Nursing), BEd, BL, Ph.D Eligible for All Govt Jobs, Futhier Studies and Abroad. Ph: 83417 74299 [V- 796960]

HOUSE FOR SALE
- విజయనగరం, RTC కంప్లెక్స్ Opp: తోటపాలెం ముత్యాలమ్మ గుడి దగ్గర 96 చ.గ.ల్లో తూర్పు/పడమర ద్వారాలు గల ఇండివిడ్యువల్ ఇల్లు అమ్మకం. ✆ 79013 99937. [B-1263197]

FLAT FOR SALE
- 3BHK NEW FLAT FOR SALE,ROAD SIDE, 100 FT RING ROAD, BABAMETTA, VZM PH: 8179222432 ,8886126262 [HA-7533]
- 2 & 3 BHK Flats For Sale, East & North Facing Units, 30-32 Lakhs. Glass Lift, Security Cameras etc. Beside CMR Layout, Mudidam, 50m from Main Highway VZM. Ph : 96661 71000 [V-2310]

PLOT FOR SALE
- వాసవి లే అవుట్ విజయనగరం నందు 220 గజాలు అప్రూవ్డ్ లే అవుట్‌లో సైట్. డైరెక్ట్ రిజిస్ట్రేషన్, కేవలం 21 లక్షలు మాత్రమే. సంప్ర : 63035 11633 [V-797091]
- For Sale : 361 Sq yards Plot at Dharmapuri Venkateshwara Nagar Layout Plot No:15 Vizianagaram. Cont : 94938 87644, 94904 59019 [V- 2320]

COMM.. HOUSE FOR SALE
- VZM, పాలిస్టర్ హౌస్ ప్రక్కనుండు, రింగ్ రోడ్ వీధిలో 133 గజాలు (GF 1137 Sft కమర్షియల్, 1st ఫ్లోర్ 1137 Sft హౌస్) 2275 Sft హౌస్ అమ్మకమునకు కలదు. P. దయాకర్. సెల్ : 97032 36789 [V-1785]

TO - LET
- To Let : 830 sft, First Floor 2 Flats, Plot No-17 at Vinayanagar Layout, Ambativalasa, Vizianagaram. Cont : 91777 55351 [V- 11781]

RENT
- 2000SFT COMMERCIAL SPACE RENT, ROAD SIDE, 100 FT RING ROAD, BABAMETTA, VZM PH : 8179222432, 8886126262 [HA-7532]

BUSINESS OFFER
- ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్‌పై ప్రతినెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. 9310515624, 8800496710 [H-42904]

HEALTH CARE
- డా॥ నిర్మల వంగపండు MD - Gen, Med (DM-Neuro) Jimper మెదడు, నరములు, వెన్నెముక వ్యాధి నిపుణులు. ఆదివారం నుండి శుక్రవారం వరకు 9am to 6pm చూసెదరు. నిర్మల న్యూరో & జనరల్ మెడికల్ సెంటర్. VZM, Appointment : 63054 71147 [V- 1774]

WANTED
- పెట్రోల్ బంక్‌లో పనిచేయుటకు పంపు ఆపరేటర్స్ (స్త్రీలు / పురుషులు) కావలెను. సంప్రదించండి 9666695743, 9866083612 [S-1260501]
- విజయనగరంలో గల ప్రముఖ షాపింగ్‌మాల్స్‌లో పనిచేయుటకు చదువుతో సంబంధం లేకుండా 19-35 వయస్సు గల యువకులు కావలెను. జీతం : 12,000/-. ఫోన్ : 91542 96344, 91542 96345. డైరెక్ట్ జాయినింగ్. [V-26461]
- రామకృష్ణ గ్రూప్, (India No.1) న్యూ ఢిల్లీ, ముంబాయి, కలకత్తా, అహ్మదాబాద్, హైదరాబాద్, విజయవాడ బ్రాంచీల కొరకు AGM, GM, మేనేజర్స్, MM, DO, HR,PRO, సూపర్‌వైజర్స్, ఆఫీస్, ఫీల్డ్ ఆఫీసర్స్, టీమ్ లీడర్స్, అడ్వైజర్లు, అకౌంటెంట్స్, డ్రైవర్లు, టెలీకాలర్స్, PA/PS, VRS, రిటైర్డ్, Ex. సర్వీస్‌మెన్ మొ॥ వారు M/F కావలెను. భో+ వ+ మంచిజీతం. ✆ 94916 51122, 94918 21122 [B-1206489]
- మా బ్యాంకింగ్ రిటైల్ Assetలో పనిచేయుటకు డాక్యుమెంట్స్ కలెక్షన్ మేనేజర్స్-20, టెలీకాలర్స్ -30, ప్రాసెసింగ్ మేనేజర్స్-20, బ్రాంచ్ మేనేజర్స్-5, రిక్రూట్మెంట్ మేనేజర్స్, రిసెప్షనిస్ట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, డ్రైవర్స్ Below Age 23 Years (M/F) కావలెను. జీతం : 20k to 30k. భోజన వసతులు కల్పించబడును. ఫోన్ : 93914 51032 [V- 797029]
- వైజాగ్‌లో గల ప్రముఖ షాపింగ్‌మాల్స్‌లో పనిచేయుటకు 19-35 వయస్సు గల యువకులు కావలెను. జీతం : 10,000/- టూ 14,000/- + ఫుడ్, రూమ్, ట్రాన్స్‌పోర్ట్ సదుపాయం కలదు. ఫోన్ : 97046 37370, 99499 04532. ఫీజు లేదు. [V.26460]
- ఉద్యోగ అవకాశాలు : వైజాగ్‌లో నూతనంగా ప్రారంభించబోవు మా సంస్థ నందు పనిచేయుటకు 10th, ఇంటర్, డిగ్రీ చదివిన యువతి, యువకులు కావలెను. పూర్తి వివరాలకు సంప్ర : 79892 80348 [V-6347]
- రియల్ ఎస్టేట్‌లో అత్యంత నూతన విధానం. 100 గజాలు లక్ష, EMI, డిస్కౌంటు కూపన్. నెలకు జీతం : 30K ✆ 91820 70657, 91332 64824 [B-566]
- మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926. [M-1167565]
- త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K. Ph: 9160900024/ 9640400073 [H-793666]
- పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-788229]
- కస్తర్బిస్నీ కాడు.VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ : 15000 -40000, ఫ్రీ రూమ్+భోజనం. Hyd. 9014885406 [HA-1022]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.